తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
24 మార్చి 2026

### జోనల్ కమిషనర్ మౌనం ఎందుకు?

గత కొంతకాలంగా సర్కిల్ 36 పరిధిలో సాగుతున్న అక్రమాల తంతుపై ఎన్నో ఫిర్యాదులు, వివిధ రూపాల్లో ఉన్నతాధికారులకు సమాచారం అందుతున్నా ఎలాంటి కదలికల్లేవు. ఈ అంశంపై ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ కూడా స్పందించకపోవడం గమనార్హం. దీంతో ఉన్నతాధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సర్కిల్–36లో జరుగుతున్న అక్రమాలు, అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరపడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# అక్రమార్కులకు తోడు ఆ ఇద్దరు...

## కుమ్మక్కయిన ఏసీపీ, సెక్షన్ అధికారి..!?

- సర్కిల్-36లో నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణాలు
- బహిరంగ విమర్శలొస్తున్నా జోనల్ కమిషనర్ మౌనమేలా..?

**ఖైరతాబాద్, మార్చి 23 (జనం సాక్షి) :** జిహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని సర్కిల్–36లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఏసీపీ సురేష్, సెక్షన్ ఆఫీసర్ సాయికిరణ్ కలిసి అక్రమ నిర్మాణాలకు తెరలేపినట్టు బాహటంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారికి అన్నీ తామై వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. గతం మాదిరిగానే ప్రస్తుత అధికారులు సైతం సైలెంట్‌గా సెటిల్మెంట్ చేసుకుంటూ సర్కారు ఖజానాకు 'పంగనామాలు' పెడుతున్నట్టు సమాచారం.

టౌన్‌ప్లానింగ్ విభాగపు అధికారులు అక్రమ నిర్మాణాలకు ప్రత్యక్షంగా మద్దతు ఇవ్వడంతో భారీస్థాయిలోనే నగదు లావాదేవీలు జరుగుతున్నట్టు సర్కిల్‌లో పలువురు కోడైకూస్తున్నారు. సర్కిల్–36లో నివాస అనుమతులతో కమర్షియల్ భవనాలు, అదనపు అంతస్తులు, పెంట్ హౌస్‌లు నిర్మిస్తున్నారని సమాచారం. జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా, అధికారుల ఆశీర్వాదంతో ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఫిర్యాదులు పెరుగుతున్నా చర్యల్లేకపోవడం, ఉన్నతాధికారుల నుంచి స్పందన రాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. 'ఫిర్యాదు చేస్తే ఫైల్ ముందుకు కదలదు.. కానీ డబ్బు ఇస్తే నిర్మాణం వేగంగా పూర్తవుతుంది' అనే ఫార్ములా ఇక్కడ పక్కాగా అమలవుతున్నట్టు స్పష్టమవుతోంది.

**గతం నుంచి ఇదే పరిస్థితి..?**

జూబ్లీహిల్స్ వంటి ఖరీదయిన ప్రాంతంలోనే అక్రమ కట్టడాలు కొనసాగడం నగర పాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సర్కిల్–36లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలకు ఉపక్రమిస్తారా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే గత కొంతకాలంగా జూబ్లీహిల్స్ సర్కిల్‌లలో టౌన్ ప్లానింగ్ ఇన్చార్జి ఏసీపీ, సెక్షన్ అధికారులుగా పనిచేసిన వారిపై తరచూ భారీస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తడం టౌన్‌ప్లానింగ్‌లో జరుగుతున్న అవినీతికి అద్దం పడుతోంది. పతాక శీర్షికన వార్తా కథనాలు వస్తే తప్ప సర్కిల్ పరిధిలో చోటుచేసుకుంటున్న అవినీతి పర్వాల పట్ల ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.



# ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చే అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో ఆశతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రజావాణికి వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారులు బాధ్యతగా పని చేయాలని సూచించారు. "అర్జీలను కేవలం స్వీకరించి పక్కన పెట్టడం కాకుండా, వాటిపై సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కారం చూపాలి. ఏ ఒక్క దరఖాస్తు కూడా అకారణంగా పెండింగ్‌లో ఉండకూడదు" అని ఆయన స్పష్టం చేశారు.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 53 ఫిర్యాదులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖ: భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర రెవెన్యూ అంశాలపై 10 అర్జీలు వచ్చాయి. ఇతర శాఖలు: మున్సిపల్, పోలీస్, సంక్షేమ శాఖలతో పాటు వివిధ విభాగాలకు సంబంధించి 43 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొండిబకాయిలు చెల్లించి...
# అభివృద్ధికి సాకరించండి

### మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను మొండిబకాయలు ఉన్న రెడ్ నోటీసు జారీ చేయడంతో పాటు తాళాలు వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా మొండి బకాయిలు ఉన్నా బటాయిదారులపై సోమవారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ టీం, బిల్ కలెక్టర్లు మరియు జవాన్లు మొండిబకాయల షాపులకు వెళ్లి తాళాలు వేయడం జరిగింది. పోట్లీ మహారాజ్ దేవాలయానికి సంబంధించి షాపులలో సీజ్ చేయడం జరిగింది.పలు దుకాణాలు ప్రైవేటు ప్రాపర్టీలకు సంబంధించి మొండి బకాయిల ధారులకు రెడ్ నోటీసులు అందిస్తూ కట్టకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. టాక్సులు చెల్లించకపోతే మున్సిపాలిటీ గ్రాండ్లు నిలిచిపోయే అవకాశం ఉందని వివరించారు. పట్టణ ప్రజలు టాక్స్ లు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమిషనర్ వెంట మేనేజర్ నరేందర్ రెడ్డి, ఆర్ ఐ రాములు, బిల్ కలెక్టర్ నాగేందర్, కపిల్, వాడా ఆఫీసర్ గోపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్,జవాన్లుతదితరులు ఉన్నారు.



# మార్కెట్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలి

- మాజీ మార్కెట్ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్
- చెత్తను తొలగించాలంటూ మార్కెట్ హమాలి, కమిషన్ ఏజెంట్ల ధర్నా..

**సికింద్రాబాద్(జనంసాక్షి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ హమాలీ అసోసియేషన్, కమిషన్ ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. గత 15 రోజులుగా చెత్తను తొలగించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ హమాలీలు, కమిషన్ ఏజెంట్లు, రైతులు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ...మార్కెట్ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త కారణంగా దుర్వాసనతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త తొలగింపులో నిర్లక్ష్యం కారణంగా హమాలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో పాటు ఎస్‌జిఎస్, చైర్మన్‌కు సమాచారం ఇచ్చి వెంటనే చెత్త తొలగించాలని కోరినట్లు తెలిపారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే వారంరోజుల పాటు మార్కెట్ యార్డ్‌ను మూసివేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రాథమిక సౌకర్యాల విషయంలో విఫలమైందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. రైతే రాజు అన్న మాటలను గుర్తు చేస్తూ, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ అంశాన్ని పార్టీ నాయకులు కేటీఆర్, హరీష్ రావు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ఆర్వీఎస్ రాజు, మిర్యాల శ్రీను, సీఎస్ అంజి, సీ2 అంజి, మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్, సదానంద్, బిక్షపతి, హమాలి సంఘం అధ్యక్షుడు యెల్లయ్య, గట్టయ్య, సమయ్య, ఇల్లయ్య, రాజయ్య, రాజు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రునికి చివరి వీడ్కోలు



**యాలాల మార్చి 23 (జనంసాక్షి):** చిన్నప్పుడు తమతో చదువుకున్న మిత్రుడు, సహాధ్యాయి, మంచికి నిలువుటద్దం షాబుద్దీన్ మరణ వార్త విన్న వారి మిత్రులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ సంగెం అనంతయ్య, కమల్ పూర్ పూర్ మహిపాల్ రెడ్డి , వార్ల రాజేందర్, పెండ్యాల రాములు, పెండ్యాల శ్రీనివాస్, హరిచ్చందర్ టీచర్, నబీ సాబ్, కొక్కల్ల ప్రకాష్ లతోపాటు ఇతర మిత్రులు యాలాల మండల పరిధిలోని దేవనూర్ గ్రామంలో వారి చిరకాల మిత్రుడు షాబుద్దీన్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తమతో చదువుకొని, తమతో ఆటపాటల్లో పాలు పంచుకున్న చిన్ననాటి మిత్రుడు షాబుద్దీన్ తమ మధ్య లేకపోవడం తమ మనసును తీవ్రంగా కలచివేసిందని బాలేశ్వర గుప్తా తీవ్ర మనో వేదనని వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. షాబుద్దీన్ ఆత్మకు ఆ భగవంతుడు అల్లా శాంతిని చేకూర్చాలని, వారి కుటుంబానికి ఈ కష్టాన్ని తట్టుకొనే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. మిత్ర బృందంతో కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిరణ్, సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అశన్న, సీనియర్ నాయకులు వెంకటయ్య, దేవులతాండ సర్పంచ్ మోహన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రామనామం...... రయ్యుమైనది

### భక్తి శ్రద్ధలతో...మూలావిరాట్ల ఊరేగింపు



**తాండూరు మార్చి 23 (జనంసాక్షి):** రాములోరి ఆలయ పునఃనిర్మాణంలో బాగంగా మొదటి రోజు భక్తి శ్రద్ధలతో...మూలావిరాట్ల ఊరేగింపు నిర్వహించారు. సోమవారం తాండూరు పట్టణంలోని శ్రీభావిగి భద్రేశ్వర ఆలయం నుండి మూలావిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు ప్రారంబించారు. మూలావిరాట్ల ఊరేగింపు పట్టణంలో ని ప్రధాన కుడళ్ల మీదుగా భజనలు సంకీర్తన లు జైశ్రీరాం... జై జై శ్రీరాం అంటూ రామ నామం తలుస్తూ ఊరేగింపు కోనసాగించారు.దీంతో పట్టణంలో అద్యామిక వాతావరణం నెలకొంది. రామనామ మంత్రంతో పట్టణం మారుమోగింది.

# ఉప్పల్ భగాయత్‌లో రోడ్ ప్రమాదం మహిళ మృతి



**ఉప్పల్, (జనంసాక్షి):** ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. టిప్పర్ వాహనం ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వివరాల ప్రకారం... నాగోలు సాయినగర్ కాలనీకి చెందిన శారద (46) యాక్టివా ద్విచక్ర వాహనంపై ఉప్పల్ ఏసియన్ థియేటర్ నుండి నాగోలు వైపు వెళ్తుండగా, బాలాజీ వైన్స్ సమీపంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు శారద తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఘటన స్థలంలో రక్తపు మడుగు ఏర్పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమాని స్తున్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. రోడ్డు భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# నిర్దిష్ట ప్రణాళిక సాధనతో పోటీపరీక్షకు సిద్ధం కావాలి

**ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి**




**తాండూరు (జనంసాక్షి):** విద్యార్థులు గురువుల మార్గదర్శనంలో నిర్దిష్ట ప్రణాళిక ,సాధనతో పోటీ పరీక్షకు సిద్ధం కావాలని ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సిద్ధార్థ జూనియర్ కళాశాలలో హిందూ ధార్మిక పరిషత్ నిర్వహిస్తున్న ఫ్రీ ఈ.ఎ.పి.సి.ఈ.టి కోచింగ్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేవలం మార్కులే కాదు పరిజ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు.అభ్యాసమే మనిషిని పరిపూర్ణునిలుగ మారుస్తుందన్నారు. విద్యార్థినిలు అందరూ ఏకాగ్రత తో సాధన చేసి విద్యా రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.గత సంవత్సరం తాండూర్‌లో మొదటి సారిగా హిందూ ధార్మిక పరిషత్ శిక్షణ నిర్వహించి అనేక విద్యార్థినులకు మంచి ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే టాప్ కాలేజీల్లో సీట్లు సాధించడం సంతోషకరం అన్నారు, ఈ సంవత్సరం కూడా బాలికల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయ మన్నారు. మునుముందు ఎన్నో కార్యక్రమలు నిర్వహించడానికి మా వంతు సహకారం కూడా అందిస్తామన్నారు. ముఖ్యంగా మా ఆర్బీఓఎల్ నుంచి..అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తున్నా మని ,ఇక ముందు కూడా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ గౌరవ అధ్యక్షులు కరణం పురుషోత్తం రావు, తాండూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి. నరేందర్, కోచింగ్ కన్వీనర్ పర్యాద రామకృష్ణ, హిందూ ధార్మిక పరిషత్ సభ్యులు ఓం ప్రకాష్ సోమాని,వినోద్ జైన్, పటేల్ విజయ్ కుమార్, జయంత్, అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిర్బంధాలు మా పోరాటాన్ని ఆపలేవు

### మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




**హయత్ నగర్, మార్చి 23 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వం లో చేపట్టిన “అసెంబ్లీ ముట్టడి” కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామున హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి నేతలను ముందస్తుగా అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తోందని వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రశ్నించకుండా అడ్డుకోవడం అన్యాయమని, బిజెపి నేతలను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రభుత్వం భయపడుతున్నదానికి నిదర్శనమని వారు తెలిపారు. ఇటువంటి నిర్బంధాలు తమ పోరాటాన్ని ఆపలేవని, ప్రజల హక్కుల కోసం, అభివృద్ధి కోసం బిజెపి పోరాటం మరింత ఉత్సాహంగా కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. కార్పొరేటర్ తో సహా రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు భరత్, కార్యకర్తలను, తదితరులను అరెస్ట్ చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయుత

### దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు

**యాలాల (జనంసాక్షి):** మృతుని కుటుంబానికి దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు ఆర్థిక చేయుత నందించారు. సోమవారం యాలాల మండలం దేవనూర్ గ్రామంలో ఫకీర్ షాబుదిన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు స్పందించారు. కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు. గ్రామ ప్రజలు సర్పంచ్ రేణుక దేవికి షన్ రావును అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఎయంసి డైరెక్టర్ మంత్రి.వెంకటయ్య,ఉప సర్పంచ్ మాధవి, బోడ్క.మల్లేశం,కుమార్, నబిసాబ్, పాల్గొన్నారు.



# బీజేవైఎం రాష్ట్ర నాయకుడు

### తెలంగాణ సంపత్ అరెస్ట్



**ఉప్పల్ (జనంసాక్షి):** రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ సంపత్‌ను పోలీసులు సోమవారం ఉదయం 5 గంటల సమయంలో ముందస్తుగా అరెస్ట్ చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునే క్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నాయకులపై ముందస్తు అరెస్టులు చేపట్టినట్లు సమాచారం. ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రశ్నలు అడిగితే అరెస్టులు చేయడం, ప్రజల కోసం పోరాడితే నిర్బంధం విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.తనను ఉదయం 5 గంటలకే ఇంటి వద్ద పోలీసులు అరెస్ట్ చేయడం ప్రజల స్వరాన్ని అణచివేయాలనే ప్రయత్నమని తెలిపారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో ప్రభుత్వం భయంతో ముందస్తు చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమని తెలంగాణ సంపత్ స్పష్టం చేశారు.

# నూతన నవాబుపేట్

# ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గిరి



**నవాబు పేట్ (జనంసాక్షి)** : నవాబుపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్సై గత ఆరు నెలల నుండి ఎస్సైగా బాధ్యతలు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు చేదోడు బాదోడుగా ఉండి వారి సమస్యలు తీర్చి దిద్దిన ఘనత ఎస్సై పుండ్లిక్ దక్కిందన్నారు. సోమవారం వికారాబాద్ బదిలీపై వెళ్లిన ఎస్సై పుండ్లిక్ స్థానంలో నూతనంగా వారి స్థానంలో వికారాబాద్ నుండి బదిలీపై వచ్చిన ఎస్సై గిరి బాధ్యతలు స్వీకరించారు.

# భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలి

**సామిడి వంశి వర్ధన్ రెడ్డి**



**హయత్ నగర్, మార్చి 23 (జనంసాక్షి):** దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికొయ్యలను ముద్దాడిన మహా వీరులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల 95వ వర్ధంతి వేడుకలను ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ హయత్‌నగర్ మండల సమితిల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణి లు హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్‌కు "భారత రత్న" పురస్కారాన్ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. నేటి యువతకు ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ యాక్ట్ ను తక్షణమే అమలు చేయాలని వారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట గడ్డపై ఆయన స్ఫూర్తి రగిలేలా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, రాబోయే తరాలకు ఆయన పోరాట చరిత్రను తెలియజేసేలా భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, మండల కార్యదర్శి మర్రి శోభన్, సహాయ కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షులు ఈనపల్లి ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిన్నె బన్నీ, గుమ్మడివల్లి గణేష్, గుమ్మడివల్లి లక్ష్మణ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్‌లో జొన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ధారూర్ మార్చి 23 (జనంసాక్షి):** మండల కేంద్రంలో జొన్న,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ కలెక్ట ర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.గత ఏడాది జొన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మండలంలో లేకపోవడంతో రైతులు తాము పండించిన పంటను విక్రయించుకునేందుకు నాన్న ఇబ్బందులు పడ్డారని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటకు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు విన్నవించుకున్నారు. వీరితోపాటు మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు.మాజీ వైస్ చైర్మన్ అంజయ్య.మాజీ కో ఆప్షన్ మెంబర్ హాఫీజ్. మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్య.వజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి.పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్-3 భూ పోరాట కేంద్రంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరై అమర వీరులకు పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలిచి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు.వారు ఉరి శిక్షను కూడా ధైర్యంగా స్వీకరించి దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరుల స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. వారి ఆశయాలను కొనసాగించడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటం అవసరమని, ఇరాన్‌పై అమెరికా మరియు ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిలిపివేసి అక్కడ శాంతి నెలకొల్పేందుకు ఐక్యరాజ్యసమితి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి, భగత్ సింగ్ వంటి మహనీయుల చరిత్రను తెలియజేసి మంచి మార్గంలో నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, బీటీసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, సిపిఐ నాయకులు సైదులు ముదిరాజ్, ఏఐఎస్ ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, గణేష్, పేరాల గోపి, బిచ్చు నాయక్, యాదగిరి, శ్రీధర్ రెడ్డి, అశోక్, పాండు, నీల, ప్రియా, అన్నపూర్ణ, రాణి, నర్సింహా, లక్కీ పాండు నాయక్, దశరథ్ పవర్, మధుసూర్ పాల్గొన్నారు.

# గ్లో బై కీర్తిలాల్స్‌కు 'ఎమర్జింగ్ బ్రాండ్ ఆఫ్‌ది ఇయర్' అవార్డు



**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** హౌస్ ఆఫ్ కీర్తిలాల్స్‌కు చెందిన ఆధునిక సహజ వజ్రాల ఆభరణాల శ్రేణి 'గ్లో బై కీర్తిలాల్స్', రిటైల్ జ్యువెల్లర్ సర్కిల్ ఆఫ్ ఎక్సలెన్స్ సౌత్-2026లో 'ఎమర్జింగ్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకుంది. బెంగళూరులో నిర్వహించిన ప్రతిష్టాత్మక రిటైల్ జ్యువెల్లర్ ఇండియా ఫోరమ్ సందర్భంగా, ఆభర ణాల రంగంలోని ఆవిష్కరణలు, నాణ్యతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్, ఎవిపి రఘునాథ్ స్వీక రించగా, జెమాలజికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమె రికాకు చెందిన అమిత్ ప్రతిహారి, రిటైల్ జ్యువెల్లర్ ఇండియాకు చెందిన సమిత్ భట్ట అందజేశారు. ఈ సందర్భంగా సూరజ్ శాంతకుమార్, కీర్తి లవర్స్ డైరెక్టర్ కుమార్ మాట్లాడుతూ గ్లో బై కీర్తిలాల్స్ అద్భుతమైన వృద్ధి, సృజనాత్మక డిజైన్ ఆవిష్క రణలు, ఆధునిక వినియోగదారుల ఆకాంక్షలకు బలంగా అనుసంధానం ఐనందుకు గుర్తింపు పొం దిందన్నారు. ఈ గుర్తింపు గ్లో బై కీర్తిలాల్స్ వృద్ధి ప్రయాణంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుం దని అన్నారు.


# నవాబుపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద 8వ రోజు భీమ్ దీక్ష



**నవాబుపేట్ (జనంసాక్షి):** నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవర ణలో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రావు విగ్రహాలకుపూలమాలలు సమర్పించినా మండల అధ్యక్షులు దివిటి ఆనందం అంబేద్కర్ విగ్రహం వద్ద గత రెండు సంవత్సరాల నుండి భీమ్ దీక్షక్ కార్యక్రమానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చి 15,నా కాన్సిరాం జయంతి పురస్కరించుకొని భీమ్ శిక్షను ప్రారంభించిఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతివరకు భీమ్ దీక్ష అవుతుం దని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం తెలిపారు.భీమ్ దీక్షలో భాగంగా నవాబుపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే,విగ్రహాలకు నిత్యమాల అలంకరించినైనది ఈ ప్రోగ్రాం 2018 నుండి మొదలుకొని ప్రతి సంవత్సరం మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు దీక్ష కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఏ ఎక్కడ గ్రామంలోనైనా ముందుండి కార్యక్రమాలను కొనసాగిస్తారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సీనియర్ జర్నలిస్టు నక్క చంద్రశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దివిటి ఆనందం,దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్, కోశాధికారి నింగి జాన్, సెక్రటరీ శ్యామ్, పులు మామిడి లక్ష్మణ్, కళాశాల చిన్నారి విద్యార్థిదివిటి అక్షర ప్రతిరోజు ఉదయం10, గంటలకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి యువజన సంఘాల నాయకులు హాజరై ఈ కార్యక్రమానికి మండలం పరిధిలోని వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు, గేట్ వనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం, గణపురం శాంతి కుమార్, ఏక్ మామిడి మాజీ సర్పంచ్ దేవయ్య, ఈశ్వర్, చంద్రయ్య, దుర్గ ప్రసాద్, ఎల్లకొండ రవీందర్, లింగంపల్లిపాండు, కృష్ణ రవి, సుధాకర్, కిష్టయ్య, అశోక్, మండల పరిధిలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి చౌరస్తాలో రోడ్డు ప్రమాదం

**సమయానికి స్పందించిన ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు**



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** తిరుమలగిరి చౌరస్తాలో సోమవారం తెల్లవారు జామున 4గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అశోక్ లేలాండ్ మినీ ట్రక్ ( టీజీ 08టీ5836), అశోక్ లేలాండ్ మినీ ట్రక్ (టీఎస్ 07డబ్ల్యు 0867) వాహనాలు డీ కొన్నాయి. విషయం తెలుసుకున్న తిరుమల గిరి ట్రాఫిక్ ఎసిపి జి.శంకర రాజు, తమ సిబ్బందితో తిరుమలగిరి ట్రాఫిక్ సిబ్బంది గణపతి, కనకయ్య లతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వాహనం లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అనంతరం వాహనాలను తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# జర్నలిస్టులపై దాడి సమాజానికి ప్రమాదం

- జర్నలిస్టులపై దాడికి పాల్పడినవారిని రిమాండ్ చెయ్యాలి
- జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి
- ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ ఆశిగారి మహేష్



**చేవెళ్ల, మార్చి 23 (జనంసాక్షి):** షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఎంజేఎఫ్ మాదిగ జర్నలిస్ట్ ఫోరం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి జర్నలిస్టులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, వాస్తవాలను వెలుగులోకి తెచ్చే కలం సైనికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇదే కోణంలో షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 20 రోజులు కావస్తున్న నిందితులను రిమాండ్ చెయ్యకుండా రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసుల జాప్యం జరుగుతుందని, రాజకీయనాయకులకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. అధికారులు కేసు పురోగతిలో కాలయాపన చేస్తుండటంతో నిందితులు సాక్షులను, ఆధారలను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండ విధినిర్వహణలో ఎన్నో కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది. కానీ అదేస్థాయిలో వారు ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిగ్గు తేల్చే నిజాలను ప్రజల ముందుంచుతారు. అలాంటి జర్నలిస్టులపై బెదిరింపులు, నిర్బంధాలు, దాడులు, అపహరణ, హత్యలు లాంటి సంఘటనలు పెరిగిపోతు న్నాయని, ఇలాంటి దాడులను ప్రతి ఒక జర్నలిస్టు ఖండించి, మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో.కన్వీనర్ నర్సాని రమేష్, జర్నలిస్టులు నరేందర్, శేఖర్ పాల్గొన్నారు.

# బడ్జెట్లో మహిళలకు పరాభవం

- మహిళలకు నెలకు రూ. 2500/- మహాలక్ష్మి పథకం అమలుకు బడ్జెట్లో సవరణ చేయాలి
- భారత్ కూటమి




**ముషీరాబాద్, (జనంసాక్షి):** తెలంగాణలోని ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు మహాలక్ష్మి పథకాన్ని తక్షణమే అమలు చేయడానికి బడ్జెట్లో సవర ణ చేయాలని భారత్ కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్క్ వద్దగల ధర్నాచౌక్లో మహిళలకు బడ్జెట్లో పరాభవం జరిగిందంటూ తెలంగాణలోని ప్రతి మహిళకు నెలకు రూపాయలు ఇస్తే 500 ఆర్థిక సాయం అందేలా బడ్జెట్లో సవరణ చేయాలని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ చైర్మన్ కాసాని శ్రీనివాసరావు గౌడ్, వర్కర్స్ పార్టీ నాయకులు రాయబడి పాండురంగం, తెలంగాణ రిపబ్లిక్ ఆన్ పార్టీ నాయకులు నక్క యాదీశ్వర్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన హామీలు నెరవేర్చలేదని, తక్షణమే ఇచ్చిన హామీలను మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలోని ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు నేరుగా జమ చేయాలని ఎలాంటి ఆలస్యం చేయకుండా ఈ ప్రయోజనాన్ని అందేలా పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని డిమాం డ్ చేశారు. తక్షణమే 2026 - 27 బడ్జెట్లో మహిళ లకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు హసన్, పోతు అశోక్, సచిన్, సత్యరాజ్, ఎండి జానీ ఓమర్, బొంగు ప్రసాద్ గౌడ్, అశోక్ పోశం తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌కి భారత రత్న ప్రకటించాలి

- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల పోరాట స్పూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్




**బోడుప్పల్ (జనంసాక్షి):** ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్బంగా ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద వారి చిత్రపటా లకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా అన్వర్ మాట్లాడుతూ....భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. మర్చి 23, 1931 రాత్రి 7:30 గంటలకు అసువులు బాశారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయప డలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది.వారి స్పూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్,శ్రీహరి, సాయి ఈశ్వర్, అభిషేక్,సిద్దు, వంశీ,మహేష్, పాల్గొన్నారు.

# యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం..

## ఆంజనేయ ప్రసాద్

**కాప్రా, (జనంసాక్షి) :** యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగ గురువు ఆంజనేయ ప్రసాద్ అన్నారు. కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పల్లె ప్యారడైజ్ ఈస్ట్ పార్క్ లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన యోగ శిక్షణ తరగతులు రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యోగా తరగతులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ యోగాతోనే సంపూర్ణ ఆరోగ్య సాధ్యమని అన్నారు. ఇక్కడ ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం ఐదున్నర గంటల నుంచి ఏడు గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మాజీ అధ్యక్షులు ధన సాగర్ రెడ్డి, కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, రెడ్డి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్,యోగ ప్రతినిధులు ఎస్ వెంకటేష్ ,పూర్ణచందర్రావు,వెంకటేష్, అనిత,ఆశ,లక్ష్మి,శోభ, కవిత పాల్గొన్నారు.

# సాయినుదీర్ కాలేజ్లో ట్రైఇంపాక్ట్ సెంటర్ను ప్రారంబించిన బాలకిష్టారెడ్డి

**కాప్రా, (జనంసాక్షి):** విద్యార్థులు చదువుతో పాటు సమాజంలోని సమస్యలు పరిక్షరించేకు సెంటర్ ఆఫ్ ఎక్సీన్సు వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైఇంపాక్ట్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మాన్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. సెంటర్ అఫ్ ఎక్సెన్సీ వారి అధ్వర్యంలో ఈసిఐఎల్ లోని సాయినుదీర్ డిగ్రీ పిజి కాలేజీలో ఏర్పాటు చేసిన ట్రైఇంపాక్ట్ సెంటర్ ను జయింట్ డైరెక్టర్ అఫ్ కమిషనరెట్ కాలేజీ ఎడ్యుకేషన్ బాలభాస్కర్, డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కొనకల్ల సూర్యప్రకాష్ గౌడ్ లతో కలసి ప్రారంభించారు. ఈసందర్భగా సాయినుదీర్ కాలేజ్ చైర్మాన్ రిసెర్చ్ హైట్స్ ఫొండేసన్ డైరెక్టర్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈట్రైఇంపాక్ట్ సెంటర్ విద్యార్థులు సమాజంలో సమస్యలును గుర్చించి వాటికి సంభదించి పరిక్షర మార్గాలను కనుగొనవచ్చని తెలిపారు. ఈకార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ రిసెర్చ్లో పాల్గొని విద్యార్థులు కాలేజితో పాటు దేశానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ ఫౌండర్ డైరెక్టర్ కె.నాగేంద్ర, సాయినుదీర్ కాలేజ్ చైర్మాన్ ఉషారాణి, కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమారాణి, ప్రొఫెసర్ ఎల్ పద్మ,, వైస్ ప్రిన్సిపల్ మోహన్ బాబు, కాలేజీ నిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్‌లో షీ-బాక్స్ సేవలు... మహిళల భద్రతకు పెద్ద అడుగు

## లైంగిక వేధింపులపై వెంటనే ఫిర్యాదు చేసే అవకాశం ప్రజల్లో హర్షం




**ఉప్పల్ మార్చి 23 (జనంసాక్షి):** మహిళల భద్రతకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన షి బాక్స్ సేవలు నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉప్పల్‌లో అందుబాటులోకి రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపులపై ఫిర్యాదులు చేయడానికి రూపొందించిన ఈ ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా బాధితులు నేరుగా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేసి వేగంగా చర్యలు తీసుకునే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తోంది.ఇప్పటివరకు ఇలాంటి సమస్యలపై ఫిర్యాదు చేయడంలో ఉన్న సంకోచం, భయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ సేవలను ప్రవేశపెట్టారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడటంతో మహిళలు ధైర్యంగా ముందుకు రావచ్చని అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌తో పాటు ఉప్పల్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉండటం గమనార్హం. మహిళల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా ఇది కీలక అడుగని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# 24 ఏళ్ల కలయిక ... అవదుల్లేని ఆనందం

- అ "పూర్వ "మధురస్మృతి
- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- చదువులమ్మ బడి - అమ్మ ఒడి
- సమ్మేళనంలో పాల్గొన్న 1993-2002 బ్యాచ్ విద్యార్థులు



**యాచారం , (జనంసాక్షి) :** ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. యాచారం మండల పరిధిలోని కురిమిద్ద పాఠశాలకు చెందిన 7వ తరగతి 1993- 2002 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు కురిమిద్ద ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భ ంగా వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచో ట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నా రు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నా రు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయిని ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరి ఏ కష్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబ డాలని నిర్ణయం తీసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి తీపీ గుర్తులను నెమరువేసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత ఇలాంటి వేడుక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క రంగంలో సెటిల్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలుచుకుంటూ, స్వీయ చిత్రాలు తీసుకొని సందడిగా, సంతోషంగా ఆడి పాడారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయనీ ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను విధ్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు అంజయ్య, రాజశేఖర్, సరస్వతి, మంజుల, చంద్రకళ, పూర్వ విద్యార్థులు కల్లేపల్లి రవీందర్, జాన్, మూలి మహేందర్, కల్లెపల్లి మహేందర్, శ్రీనివాస్, రవి, శ్రీశైలం, సురేష్, పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం

### బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి



**చేవెళ్ల, (జనంసాక్షి)** భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం అని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు, సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసి భగత్ సింగ్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం కోసం ఆయన చేసిన త్యాగా లు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శ ంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మధుకర్ రెడ్డి, గణేశ్, హర్షిత్, రాకేష్, రాఘవేంద్ర చారి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో హామీల పోరాటం ఆగదు మున్నూరు శ్రీకాంత్



**చేవెళ్ల, మార్చి 23 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అరు హామీ లు అమలు కోరితే అరెస్టులు చేయడం అన్యాయమని బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో పోలీసులు ఆయనతో పాటు బర్ల కృష్ణ యాదవ్‌ను అదుపులోకి తీసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ని అరెస్టులు చేసిన ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని పేర్కొన్నారు.

## సేవే తత్వం..... సేవే తమ మార్గం

- లైన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తాం.
- ఈఏపి సెట్ విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ
- తాండూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప




**తాండూరు (జనంసాక్షి):** సేవే తత్వం సేవే తమ మార్గమని తాండూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని సిద్ధార్థ కళాశాలలో హిందూ ధార్మిక పరిషత్ సౌజన్యంతో తాండూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ తీసుకుంటున్న ఈఏపి సెట్ విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్కులు, పెన్నులు అందజే శారు. ఈ కార్యక్రమానికి ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్లు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్యంగా విద్యా,వైద్యం, కంటి తదితర రంగాలలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతున్నామని వెల్లడించారు. సేవే తమ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నటరాజు, కోశాధికారి గౌరీ శంకర్, సభ్యులు గోపాల్ కృష్ణ, సంగప్ప, జయంత్, ఓం ప్రకాష్ సోమని, వై. బసనప్ప, పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం

### మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, (జనంసాక్షి)** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదా యకం ఆయన ఆశయాలను ఆచ రణలో పెట్టాలని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అన్యాయం, అసమానతలపై భగత్ సింగ్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని, యువత ఆయన బాటలో నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు సుశాంత్, మహేష్, ఫరూక్, మదన్, భోజి రెడ్డి, రఫీక్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలుకై అసెంబ్లీ ముట్టడి బిజెపి నాయకులు అరెస్ట్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, సం క్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, పార్ల మెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి పొన్నమోని మల్లేష్ యాదవ్, బీజేపీ నాయకులు అసెంబ్లీకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీ సులు అడ్డుకుని వారిని అరెస్ట్ చేసి ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అర్హులైనకి పెన్షన్ వెంటనే ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాపాద విజయ్ కుమార్, హరికిషన్ జీ, సందీప్ ముది రాజ్, బండారి బాలకృష్ణ, గోదా పాండు యాదవ్, సురెడ్డి వినయ్ రెడ్డి, రాజ్ కుమార్, వంశీ యాదవ్, బాతుకు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టర్ పరిశీలన

### పరీక్షలు సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లాలో జరుగు తున్న పదో తరగతి పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం పరిశీలించారు. శామీర్‌పేట్ మండలం హకీంపేట్‌లోని తెలం గాణ ప్రభుత్వ స్పోర్ట్స్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శిం చిన కలెక్టర్, పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండి పరీ క్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించాలని సూచి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షలు జరుగుతున్న తరగతి గదులను సందర్శించి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలిం చారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, వైద్య సదుపా యాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, గైర్హాజరు ఎంతమంది ఉన్నారు అనే వివరాలను కూడా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, శామీర్‌పేట్ మండల తహసీల్దార్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.



## గోశాల ఏర్పాటుతో ఆధ్యాత్మికం బలపడుతుంది

### సర్పంచ్ నాద్రిగా శ్రీకాంత్ రెడ్డి



**మర్పల్లి మార్చి 23 (జనంసాక్షి)** రావులపల్లి గ్రామంలో గోశాల ఏర్పాటుతో ఆధ్యాత్మిక వాతావరణ మరింత బలపడుతుందని, దేవాలయం చుట్టూ భక్తిభావం పెంపొందుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ నాద్రిగా శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో పీతాంబరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి దాతగా వ్యవహరించిన నాద్రిగా అనంతరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలో కేవలం గోవుల సంరక్షణ కేంద్రాలు మాత్రమే కాదని మన సంస్కృతి సంప్రదాయాల ప్రతీకలు అని గోమాతను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక చింతను పెరుగుతుందన్నారు. దేవాల య కేంద్రంగా ఇలాంటి కార్యక్రమాలు జరగడం వల్ల గ్రామ సమాజం ఒకటిగా నిలుస్తుందని ఆధ్యాత్మికతతో సామాజిక ఐక్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల బ్రాహ్మము, ఉప సర్పంచ్ పాండయ్య, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కిషోర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్ల నర్సిములు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో బిజెపి నాయకుల అరెస్ట్

- 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చేవరకు పోరాటం ఆపేదేలేదు
- వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు



**వికారాబాద్ మార్చి 23, (జనంసాక్షి):** తెలంగాణలో ప్రజా పాలన పేరుతో రాక్షస పాలన చేస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఇచ్చిన పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించడంతో ప్రజా పోరాటాన్ని ఆపలేరని వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అమలు చేయడం లేదని, అవినీతి, అరాచక కమిషన్ల పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాటానికి నేడు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు ను పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు,ప్రజల పక్షాన నిలబడి అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు, ప్రశ్నిస్తే సంకెళ్లా మీ వైఫల్యాలను ఎండగడితే అరెస్టులతో భయపెట్టాలని చూడటం పిరికిపంద చర్యలని, అరెస్టు చేసినంత మాత్రాన ప్రజల నుండి, వారి ఆగ్రహం నుండి మీరు తప్పించుకోలేరన్నారు,జైలు గోడలు ప్రజా ఉద్యమాలను ఆపలేవని ఈ అణిచివేత ధోరణి మీ పతనానికి నాంది పలుకుతుందన్నారు,అక్రమంగా అరెస్టు చేసిన శ్రీ ఎన్. రామచందర్ రావు ను, కార్యకర్తలను ఎటువంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**మొయినాబాద్, (జనంసాక్షి):** తోల్కట్ట గ్రామంలో సోమవారం భగత్ సింగ్ యువజన సంఘం సమక్షం లో ఈరోజు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ల 95 వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. సహిద్ భగత్ సింగ్ సుఖదేవ్ లు దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి కొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వాళ్ళను పాలకులపై విరిచిత్ర పోరాటం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాలకు సైతం స్వేచ్ఛ అందించేందుకు వారు చేసే త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. భగత్ సింగ్ కలలుగన్న సమాజం కుల మత భేదాలు లేని పేద ధనిక పేద లేని అవినీతి రహిత సమాజ నిర్మాణం నేటికీ సాధించాల్సిన లక్ష్యం అని తెలిపారు కానీ నేటి యువత ఆ దిశగా పూర్తిగా పనిచేయడం లేదని ఆవేద వ్యక్తం చేశారు. యువత చెడు అలవా ట్లకు ముఖ్యంగా డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి క్రీడలు వైపు మల్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోల్కట్ట మాజీ సర్పంచ్ బి.సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఎండి. ఇనాయత్, వార్డు సభ్యులు ఈ.కుమార్, కే.నవీన్, కే.రమేష్ భగత్ సింగ్ యూత్ సంఘం నాయకులు చాకలి రవీందర్, మొండ్ర శ్రీకాంత్, చాకలి యాదగిరి, ఉమర్ఖాన్, ముట్పూరి శ్రీకాంత్ గౌడ్, ఆనంద్. కుమ్మరి విష్ణు, ఇంద్రసేన, జనవరి కృష్ణ, పాల్గొన్నారు.

# ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే

### సిఎంసి కమిషనర్ సృజన

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉంటూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని సిఎంసి కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో వివిధ స్థాయిల అధికారులు, అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించారు. పాలనాపరమైన కీలక అంశాలపై అధికారులతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సమీక్షను నిర్వహించినట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధిపతులు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు మరియు ఇతర అధికారులతో వివిధ అంశాల పట్ల కూలంకషమైన సమీక్షను కొనసాగించినట్లు కమిషనర్ సృజన వివరించారు. పరిపాలన పనితీరు, సేవలందించే విధానం, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగంపై ఆమె చర్చించినట్లు పేర్కొన్నారు. పరిపాలన విభాగంలోని యంత్రాంగం మొత్తం జవాబుదారీతనాన్ని బలోపేతం చేయాలని, పారదర్శకతను పెంపొందించాలని, వ్యక్తిగత విచక్షణకు తావులేకుండా చూడాలని గట్టిగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం మరియు పౌర సేవలే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ అన్ని ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా స్పష్టమైన మరియు బాధ్యతాయుతమైన సమాధానాలతో పరిష్కరించాలని సూచించడం జరిగిందని తెలిపారు. అర్జీదారులు సమర్పించే ఫిర్యాదులలో భాగంగా సంబంధిత అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, వాటికి సంబంధించిన ఆధారాలను మరియు పత్రాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించడం జరిగిందన్నారు.



కేవలం ఫిర్యాదుల సంఖ్యే కాకుండా, పరిష్కార నాణ్యత కూడా ముఖ్యమని సిఎంసి కమిషనర్ స్పష్టం చేశారు. అర్జీదారుల నుండి అందిన ఫిర్యాదులను తిరస్కరిస్తున్న విషయంలో ప్రత్యేక ఆడిట్ నిర్వహిస్తామని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. జనన-మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి పన్ను మరియు ఇతర పౌర సేవలపై అధికారులకు కీలక సూచనలు చేస్తూ ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురిచేయకూడదని ఆదేశించారు. అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న దరఖాస్తుల విషయంలో ఉద్దేశపూర్వకంగా తాత్సారం చేస్తే సదరు అధికారులు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకుంటారని సిఎంసి కమిషనర్ హెచ్చరించారు. 'ప్రజావాణి' దరఖాస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి వారం 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' సమర్పించాలని ఆయా విభాగాల ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఆక్రమణల తొలగింపు మరియు మౌలిక సదుపాయాల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండాలని, క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సృజన సూచించారు.

# నేడు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన

### కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మండల పరిధిలోని తుంకిమెట్ల రైతు వేదిక భవనంలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు కొడంగల్ వ్యవసా య శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో ఆర్పీఎల్ ,కెపాసిటీ బిల్డింగ్స్ వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్ అన్నారు.డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానంపై జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం తదితరులు హాజరు కానున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి బ్లాక్ ఫార్వర్డ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్



**తలకొండపల్లి (జనంసాక్షి):** మండలంలోని మెదక్ పల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిల్పనున్నట్లు పేర్కొన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి విడతలవారీగా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డి,వార్డు సభ్యులు దరువుల ఇందిరమ్మ,దరువుల జంగమ్మ,దరువుల యాదయ్య, అక్కలి బాలమణి,గ్రామ పెద్దలు తిరుమణి విష్ణు గౌడ్,తిరుమణి నరేందర్ గౌడ్,తిరుమణి ఈశ్వర్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ రాంచంద్రయ్య,పంచాయతీ కార్యదర్శి జంగయ్య, నరేందర్,నరేష్,మాధవులు, పాల్గొన్నారు.

# విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్‌ను సవరించి కనీసం 15% వరకు పెంచాలి

### విద్యా పరిరక్షణ సమితి

**హయత్ నగర్, మార్చి 23 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.2% నిధులు కేటాయించడం పట్ల తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ కె. చక్రధరరావు, ప్రొఫెసర్ జి. హరగోపాల్, ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణలు విస్మయాన్ని వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ధ్వంసమైన ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి విద్యా పరిరక్షణ కమిటీ, విద్యార్థి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా కనీసం 20 శాతం నిధులు ఇవ్వకపోవడం దారుణమని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ మేనిఫెస్టోలో ఇతర రాష్ట్రాలలో లాగా 15% నిధులు కేటాయిస్తానన్న విషయాన్ని కూడా విస్మరించిందని వారు గుర్తు చేశారు.పూర్వ ప్రాథమిక విద్యను 2,500 స్కూళ్లకు విస్తరిస్తామని చెబుతూనే బడ్జెట్ లో ఒక్క పైసా కూడా ఇవ్వకపోవడం చూస్తే ప్రభుత్వానికి ఎంతవరకు చిత్తశుద్ధి ఉన్నదే ప్రశ్న తలెత్తుతుందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకపోవడం, పూర్వ ప్రాథమిక విద్య కోసం టీచర్లకు శిక్షణ గురించి ప్రస్తావించి బడ్జెట్ కేటాయించకపోవడం ఎవరి ప్రయోజనాల కొరకని వారు ప్రశ్నించారు. యూనివర్సిటీ విద్యలో ప్రతీ యూనివర్సిటీ అభివృద్ధి కోసం కనీసం 500 కోట్లు కేటాయించే బదులు అత్యంత తక్కువగా కాకతీయ యూనివర్సిటీకి 40 కోట్లు,




మహాత్మా గాంధీ యూనివర్సిటీకి 35 కోట్లు, పాలమూరు యూనివర్సిటీకి 35 కోట్లు, తెలంగాణ యూనివర్సిటీ 25 కోట్లు కేటాయించడం చూస్తే ఇక వాటి మనుగడ కష్టమవుతుందని వారు ఆందోళన వెలిబుచ్చారు. కేటాయించిన డబ్బులను ఖర్చు చేయడం లేదని టిఆర్ఎస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024- 25 లో ఉన్నత విద్య కు ప్రగతి పద్దు కింద 617 కోట్లు కేటాయించి 46 కోట్లు మాత్రమే అంటే 7 శాతం కూడా ఖర్చు పెట్టలేదని వారు విశ్లేషించారు. ఇప్పటికైనా అసెంబ్లీలో విద్యారంగ ప్రాధాన్యతలను చర్చించి, అర్థం చేసుకుని విద్యకు కనీసం నిధులు 15% పెంచాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం కార్యవర్గం ఎన్నిక

## సర్పంచుల సంఘం అధ్యక్షులుగా కటికల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి (జనంసాక్షి):** తలకొండపల్లి మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం ప్రశాంతంగా జరిగింది.తలకొండపల్లి మండల కేంద్రంలో ఓ గార్డెన్ లో వివిధ గ్రామాల సర్పంచులందరి సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు.మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,గౌరవ అధ్యక్షులుగా మాకం వీరేశలింగం,ఉపాధ్యక్షులుగా కొర్ర శిరీష కృష్ణ నాయక్,జినుకుంట్ల చంద్రశేఖర్,కడారి రామకృష్ణ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి మహేష్,కార్యదర్శిగా రమేష్,కోశాధికారిగా గుల్ల సుధాకర్,కార్యవర్గ సభ్యులుగా పసుల మల్లేష్,చింతల రమేష్,కేతావత్ కళ్యాణ్,బజారి పుష్పలత అంజిరెడ్డి,లను అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు సమావేశంలో పాల్గొన్న ఇతర సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కటికల శేఖర్ మాట్లాడుతూ.. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీల కతీతంగా అందరితో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు.నాపై నమ్మకంతో సర్పంచులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.కొత్తగా గెలిచిన సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ మెరుగైన సేవలను అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ ఏకగ్రీవ ఎన్నిక మండలంలో సర్పంచుల మధ్య ఉన్న ఐక్యమత్యాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నిర్మల శ్రీశైలం యాదవ్,సొల్లు రంగమ్మ-సుధాకర్,వానరాశి రాములమ్మ-వెంకటేష్, భైరపాగ జంగమ్మ బాలస్వామి,కడారి శేఖర్ యాదవ్,కేతావత్ శ్రీను,అనిత మల్లేష్, మూడవత్ దేవ్ల నాయక్,,ధర్మ నాయక్,రవీందర్ నాయక్,పాత్లావత్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# సిఎంసి పరిధి ప్రజావాణి లో 36 వినతుల స్వీకరణ




**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సిఎంసి కమిషనర్ సృజన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ విభాగాల నుండి మొత్తం 37 ఫిర్యాదులు అందినట్లు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా పట్టణ ప్రణాళిక విభాగం, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల నుండి అర్జీలు అందినట్లు కమిషనర్ సృజన తెలిపారు.

**మియాపూర్ సర్కిల్ పరిధిలో....**

శేరిలింగంపల్లి జోన్ మియాపూర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ సంబంధిత అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధి వివిధ ప్రాంతాల నుండి మొత్తం 13 ఫిర్యాదులు ప్రజావాణిలో నమోదైనట్లు తెలియజేశారు. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగం నుండి అత్యధికంగా 07, రెవెన్యూ విభాగం నుండి ఒకటి, హెల్త్ అండ్ శానిటేషన్ రింగు నుండి ఒకటి, ఇంజనీరింగ్ విభాగం నుండి 04 ఫిర్యాదులు అందినట్లు డిసిపి వివరించారు. ఈ సందర్భంగా శశిరేఖ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై సంబంధిత విభాగాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని ఆమె సూచించారు. జెడ్సి హేమంత్ భోర్ఖడే సూచించారు.

# ఇటీవల ప్రకటించిన టీజీ సెట్ 2025 ఫలితాలు రాజ్యాంగ రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధం

- **తక్షణమే ఫలితాలను సవరించి తిరిగి ప్రకటించాలి**
- **బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్**



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఇటీవల ప్రకటించిన టీజీ సెట్ 2025 ఫలితాలు రాజ్యాంగ రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ పేర్కొన్నారు. తక్షణమే ఫలితాలను సవరించి తిరిగి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ..ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టం ప్రకారము ఒక కోర్సులో 100 ఉన్నాయి అనుకుంటే ఉన్న 100 సీట్లకు భంగం కాకుండ సూపర్ న్యూమరీ కోటా కింద 10 శాతం రిజర్వేషన్లను కల్పించవచ్చునని చట్టం చెబుతుందన్నారు. కానీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన టిజి సెట్ 2025 లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది జనరల్ కోట 46 నుండి 36 తగ్గించడం వల్లన నేరుగా 249 సీట్లు ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు ఓసి విద్యార్థులు కోల్పోయారన్నారు.

దీని వల్ల అన్ని సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది 100:10 సూపర్ న్యూమరి పద్ధతిలో కల్పించాలిన్నారు. తక్షణమే ఓయూ విసి కుమార్ టీజీ సెట్ 2025 మెంబెర్ సెక్రటరీ శ్రీనివాస్ కు ఆదేశాలను జారిచేయాలనీ బొల్లెపల్లి స్వామి గౌడ్ సూచించారు. ఫలితాలను సవరించి కొత్త ఫలితాలను ప్రకటించకపోతే అధికారులకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని బొల్లెపల్లి స్వామి గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, పండరీ,మహేష్ శ్రీకాంత్, శివ, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఓయూలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో మరో సరికొత్త అధ్యాయం నమోదు కానుంది. మహిళా సాధికారత, మహిళా నాయకత్వం, మహిళల పురోభివృద్ధి, సమగ్రాభివృద్ధి అంశాలను కేంద్రంగా చేసుకుని నేటి నుండి మూడు రోజుల పాటు 'అంతర్జాతీయ మహిళా సదస్సు (ఓయూఐడబ్ల్యూసీ2026)'ను ఘనంగా నిర్వహించనున్నారు. 108 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉస్మానియా వయూనివర్సిటీ చరిత్రలోనే తొలిసారిగా ఈ అంతర్జాతీయ మహిళా సదస్సును మార్చి 24 నుంచి 26 వరకు ప్రతిష్టాత్మక ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 దిశగా, విద్య మరియు నాయకత్వ రంగాలలో మహిళా సాధికారత ద్వారా ప్రపంచ స్థాయి ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. గివ్ టు గెయిన్: మహిళా శక్తి -- సుస్థిరత అనే ఇతివృత్తంతో జరగనున్న ఈ సదస్సు విద్యార్థులను కేవలం అభ్యాసకులుగా కాకుండా సమాజానికి మార్గదర్శకులుగా తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా, విద్యా సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు 1,200 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు. వీరిలో 500 మంది అధ్యాపకులు, 700 మంది విద్యార్థులు పాల్గొని తమ అనుభవాలు, పరిశోధనలను పంచుకోనున్నారు.

# వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి

- **2 లక్షల ఆర్థిక సాయం**
- **అండగా ఉంటామని భరోసా**
- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**



**మల్కాజిగిరి (జనంసాక్షి):** వినాయకనగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిడుగు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం వారి నివాసానికి వెళ్లి, వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి వెంకటేష్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ, తక్షణ సహాయం కింద 2 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చినా తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతరెడ్డి, బికె శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, ఎస్ఆర్ ప్రసాద్, పిట్టల నాగరాజు, సయ్యద్ యూసుఫ్ బాయ్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, బాలరాజు యాదవ్, ఆగమయ్య, కపిల్, ఆశా, ఇందిర ప్రియదర్శిని, ధరణి కుమార్, పాండు రంగచారి, యాది పాల్గొన్నారు.



**మొయినాబాద్, (జనంసాక్షి): మొయినాబాద్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97వ బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు.**




# సాహిత్యం నిత్య చైతన్య ప్రవాహం

## ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్య

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలుగు సాహిత్యం సమకాలీన సమాజాన్ని చైతన్య పరుస్తూనే, భిన్న స్రవంతులుగా తనదైన ప్రత్యేక అస్తిత్వంతో పయనిస్తుందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యనించారు. సోమవారం రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు ఇంగ్లీష్ , హిందీ, తెలుగు భాషలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో తెలుగు విభాగానికి ముఖ్య అతిథిగా అంతర్జాలం ద్వారా హెచ్‌సియు నుండి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఒకప్పటి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆంధ్ర మహాభారతానికి శ్రీకారం జరిగిందనీ, ఆ పరిసర ప్రాంతాలన్నీ శ్రీనాథుడు తిరిగాడని, పక్కనే ద్రాక్షారామం పవిత్రమైన పుణ్యక్షేత్రానికి సాహిత్యంలో విశేషమైన స్థానం ఉందని, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, కందుకూరి వీరేశలింగం, కుసుమ ధర్మన్న, బోయి భీమన్న, జ్ఞానానందకవి మహా కవులు ఆ ప్రాంతంలోని వారేనని, ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూనే సమకాలీన అస్తిత్వ ఉద్యమాలకు ఓతమిచ్చేలా అక్కడ సాహిత్యం ప్రభవించిందని చర్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివరించారు. మహాత్మా గాంధీ ప్రభావంతో సంస్కరణ ఉద్యమంలో భాగంగా పాద సుబ్రహ్మణ్య శాస్త్రి గొప్ప కథలు రాశారని, వరవిక్రియ వంటి నాటకం కూడా ఆ ప్రాంతం నుండి వచ్చిందని ఆయన వివరించారు. తెలుగులో ఏ2026 సాహిత్యం గురించి మాట్లాడితే భావ అభ్యుదయ విప్లవ దళిత, స్త్రీవాద, మైనారిటీ, ప్రాంతీయవాద, డయస్పర సాహిత్యాలు తెలుగు సాహిత్యాన్ని సంపన్నం చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాల నుండి ఆచార్య జి.లక్ష్మీకాంతరావు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య ఎస్.వి.ఎస్.ఎస్.ఎన్.రాజు, డా.ఎం.మధు, శ్రీ భరత్ గుప్త, డా.సిహెచ్.కృష్ణ, డా.పి.వి.కృష్ణాజి, కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ, ఆచార్య జి.వి.రత్నాకర్, ఆచార్య శేషుబాబు, డా.సుంకర గోపాల్, సదస్సు కన్వీనర్లు డా.ఎన్.లక్ష్మి, డా.ఎన్.వి.రమణ, డా.ఎన్.సుజాత, షహజాదీ. బేగమ్, డా.కె.శ్రీదేవి తదతరులు పాల్గొన్నారు.

# ఓ లలితమ్మ కన్నీటి గాథ..!

### నాడు భర్త.. నేడు కుమారుడు మృతి

- తల్లడిల్లిపోతున్న శ్రీనివాస్ చౌదరి కుటుంబ సభ్యులు
- నేడు ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు
- అమెరికా నుంచి చేరుకోనున్న భార్యా పిల్లలు





**హుజూర్‌నగర్ రూరల్, మార్చి 23 (జనంసాక్షి) :**

కట్టుకున్న బంధాన్ని.. కన్నపేగును కోల్పోయిన ఆ తల్లి విషణ్ణవదనంతో ఉండిపోయింది. ఆమె జ్ఞాపకాలు తలచుకుంటూ కన్నీళ్లకే కన్నీళ్లొస్తున్నాయి. 'మంచి'కి మారుపేరుగా నిలిచిన కుటుంబ పెద్దదిక్కులు ఒక్కొక్కరిగా దూరం కావడంతో కుటుంబమే కాదు.. సొంతూరి ప్రజలు సైతం దు:ఖసాగరంలో మునిగిపోయారు. హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన కీ.శే రిటైర్డ్ ఉపాధ్యాయులు యలమంచి నరేంద్రనాథ్ ప్రసాద్, లలితమ్మ (76)దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2005 మే11న కోదాడ సమీపంలోని తమ్మర బండపాలెం రైస్ మిల్లుల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతిచెందారు. ఆదివారం ఉదయం కుమారుడు మృతి చెందటంతో ఆమెను ఓదార్చడం కష్టంగా మారింది. మే మొదటివారంలో అమెరికాకు వస్తున్నట్టు తన భార్య, పిల్లలకు శ్రీనివాస్ చౌదరి చెప్పినట్లు సమాచారం. ఆయన 30 ఏళ్ల క్రితం ఉద్యోగరీత్యా అమెరికాలోని వర్జీనియాలో రాష్ట్రంలో స్థిరపడ్డారు. వారికి అమెరికా పౌరసత్వమూ ఉంది. ప్రమాదవశాత్తు ఆదివారం ఉదయం మెట్లు దిగుతూ జారిపడి మరణించడం అందరినీ కలచివేసింది. ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన భౌతికకాయాన్ని భద్రపరచగా.. సోమవారం సాయంత్రం ప్రభుత్వ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.


అనంతరం శ్రీనివాస్ చౌదరి మృతదేహాన్ని బంధువులకు అప్పగించడంతో సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ప్రజలు, అభిమానులు, మిత్రుల సందర్శనార్థం ఉంచారు. అంతకుముందు హుజూర్‌నగర్ నుంచి లింగగిరి మీదుగా గ్రామ యువత బైక్ ర్యాలీతో ఆయన నివాసానికి మృతదేహాన్ని తరలించారు. శ్రీనివాస్ చౌదరి భార్య, ఇద్దరు కుమారులు అమెరికా నుండి నేడు ఉదయం ఏడు గంటలకు శ్రీనివాసపురం గ్రామానికి చేరుకుంటారని, ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తారని బంధువులు తెలిపారు. ఆయన మృతితో బంధువులు, మహిళలు, యువకులు, చిన్ననాటి మిత్రులు, గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తీరు చూపరులను కలచివేస్తుంది.

# 'సత్య సాధన' అనుబంధం.. వృద్ధులకు ఎంతో మమకారం..!

- పండుటాకుల సంరక్షణకు ఫౌండేషన్ అవిరళ కృషి
- వారి గౌరవప్రద మజిలీ కోసం నిరంతరం తపన
- ఇంటిగ్రేటెడ్ అసిస్టెంట్ లివింగ్ సెంటర్ భవనం ప్రారంభం



**మేడ్చల్ మల్కాజిగిరి (జనంసాక్షి) :** వృద్ధుల సంరక్షణకు సత్య సాధన ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు సత్య సాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కొమ్మినేని సత్యనారాయణ, సత్యసాధన ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ కొమ్మినేని విజయలక్ష్మి అన్నారు. ఆదివారం కీసర మండలం గోధుమకుంటా గ్రామంలోని టిపిఎస్ నగర్ కాలనీలో సత్య సాధన ఫౌండేషన్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో విజయ హోమ్స్ ఫర్ ఎల్డర్స్ ప్రాంగణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అసిస్టెంట్ లివింగ్ సెంటర్ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ మానవసేవే... మాధవ సేవ అనే లక్ష్యంతో లైఫ్ ట్రస్ట్ సేవా తత్పరత కలిగిన పెద్దల సమన్వయంతో ఏర్పడిన సంస్థ సత్యసాధన ఫౌండేషన్ అన్నారు. ప్రస్తుతం సత్యసాధన ఫౌండేషన్, విజయ హెల్త్ కేర్ హాస్పిటల్, విజయ హెల్త్ కేర్ అకాడమీ సొసైటీ సౌజన్యంతో విజయ హోమ్స్ ఫర్ ఎల్డర్స్ ద్వారా వృద్ధులకు సేవలు అందిస్తుందన్నారు. 2014లో వృద్ధులకు ఆశా కిరణంగా ప్రారంభమైన విజయ హోమ్స్ ఫర్ ఎల్డర్స్ మొదటగా కంఫర్ట్ లివింగ్ సెంటర్‌గా ప్రారంభమై వృద్ధులకు సురక్షితమైన సౌకర్యమైన నివాసాన్ని అందించిందన్నారు. సమగ్ర సేవల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద స్థాయి సౌకర్యం అవసరమని భావించి ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ అసిస్టెంట్ లివింగ్ సెంటర్‌ను నిర్మించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు విజయ హోమ్స్ ఫర్ ఎల్డర్స్ 170 మందికిపైగా వృద్ధులకు సేవలు అందించగా ప్రస్తుతం సుమారు 70 మంది వృద్ధులు నివసిస్తూ సేవలు పొందుతున్నారన్నారు. వృద్ధుల




గౌరవం, భద్రత, జీవన నాణ్యతను పరిరక్షించే సమాజ ఆధారిత సహాయ జీవన వాతావరణాల అవసరం పెరుగుతుందన్నారు. వృద్ధులు గౌరవంతో స్వాతంత్రంగా జీవించగలిగేలా సమగ్ర సంరక్షణ సేవలతో కూడిన పోషక వాతావరణాన్ని సృష్టించడం మా దృక్పథం అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సహకారంతో వృద్ధులకు సానుభూతి సంరక్షణను అందించడం మా లక్ష్యమని తెలిపారు. జీవితాంతం గౌరవప్రదంగా జీవించే అవకాశం కల్పిస్తూ ఆధ్యాత్మిక ప్రయాణం పూర్తయ్యే వరకు సంరక్షణ అందించడం మా సేవ తత్వం అన్నారు. కార్యక్రమంలో విశ్వయోగి విశ్వంజీ మహారాజ్, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, ప్రొఫెసర్ డాక్టర్ పి శంకర్, కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బి భాస్కరరావు, రామోజీ ఫిలిం సిటీ మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి విజయేశ్వరి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ జి చంద్రమౌళి, సత్య సాధన ఫౌండేషన్ కోశాధికారి కాట్రగడ్డ లక్ష్మీనరసింహారావు, లైఫ్ ట్రస్ట్ డాక్టర్ ఉప్పలూరి రామకృష్ణ, కోఆర్డినేటర్ డాక్టర్ కాట్రగడ్డ సోనాలి తదితరులు పాల్గొన్నారు.

